

keratam.in

కెరటం

(సామాన్యుడి ఆయుధం) న్యూస్

www.digital.keratam.in

శనివారం, 17 జూన్ 2023



# రూ.115కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీలో

# అభివృద్ధి పనులు



- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకొచ్చా
- ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే నా లక్ష్యం
- పట్టణ ప్రగతి పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం చాలా సంతోషం
- పోడు హక్కు పత్రాలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం
- కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవం




**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు 115 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పథకాలకు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవంలో జిల్లా కలెక్టర్ అనుదీప్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కొత్తగూడెం మున్సిపాలిటీలో అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక సదుపా యాలు కల్పించడమే తన లక్ష్యమని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు, దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రజలకు 2014 నుండి ఇప్పటి వరకు ఇండ్లు కట్టుకున్న ఇంటి వారికి హక్కు పత్రాలు అందిస్తున్నామని చెప్పారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు పోడు హక్కు పత్రాలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని త్వరలో వారికి పట్టాలు అందించనున్నట్లు చెప్పారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. కరోనా కష్టకాలంలో మున్సిపల్ సిబ్బంది ప్రజలకు విశేషమైన సేవలు అందించని వారి సేవలకు సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది విధులు ఎంతో ప్రత్యేకమైనవని చెప్పారు. మంచి పనులకు ఎల్లపుడు ప్రజల నుండి మన్ననలు వస్తుంటాయని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి పనులతో ఎంతో ప్రగతి సాధించినట్లు చెప్పారు. మనం చేసిన పనులు ప్రజలకు తెలియ చేసేందుకు ఈ కార్యక్రమం సువర్ణ అవకాశమని చెప్పారు. మనం చేసిన ప్రగతి పురోగతిని గుర్తు చేసుకునేది పట్టణ ప్రగతి కార్యక్రమం అని అన్నారు. మున్సిపాలిటీలలో 12 లక్షల జనాభా ఉందని, దాంట్లో నాలుగు మున్సిపాలిటీలో 50 శాతం జనాభా ఉన్నారని, జిల్లాలో 481 గ్రామపంచాయతీలలో 50 శాతం ప్రజలు ఉన్నారని మున్సిపాలిటీలలో ఏ విధంగా ఖర్చులు ఉంటాయో పల్లెల్లో కూడా ఆ విధంగానే ఖర్చులు ఉంటాయని దానికి అనుగుణంగా మున్సిపాలిటీలను పల్లెలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. నాగరిక ప్రపంచంలో మున్సిపాలిటీలు దినదినంగా అభివృద్ధి చెందుతున్నాయని కొత్తగూడెంలోని ఎంజీ రోడ్డు నుండి రామవరం వరకు పచ్చని చెట్లు, డివైడర్లు రోడ్డు చుట్టూ హరితవనంగా కనిపిస్తు పచ్చదనాన్ని సంతరించుకున్నాయని అన్నారు. నేటి యువతను క్రీడల్లో ప్రపంచ స్థాయి ఆటగాళ్ళుగ్గా తయారు చేయడానికి క్రీడా మైదానాలు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. మున్సిపాలిటీలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు చొరవతో బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, రెండు టెన్నిస్ కోర్టులు, బ్యాట్మెంటన్ కోర్టు వంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లతో పాటు రన్నింగ్ ట్రాక్ నిర్మాణాలు చేపట్టామని చెప్పారు. మున్సిపాలిటీకి ఎమ్మెల్యే చొరవతో 115 కోట్ల రూపాయలు సీఎం మంజూరు చేసారని, త్వరలోనే వార్డులలో మౌలిక వసతులు కల్పనకు పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా నాళాలు, డ్రైన్లు, రోడ్లు, లైట్లు ఏర్పాటు పనులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. 481 గ్రామపంచాయతీలలో నాగరిక తతో పాటు పెరుగుతున్న జనాభా అర్బన్ పాపులేషన్‌కు అనుగుణంగా మౌలిక వస తులు కల్పించడానికి చేపట్టిన పట్టణ ప్రగతి ద్వారా ఎన్నో సమస్యలు పరిష్కరించుకున్నా మని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగూడెం మున్సిపాలిటీలకు దీటుగా పార్కులు ఏర్పాటు చేసుకున్నామని పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండున్నర సంవత్సరాలలో ఆహ్లాదకరమైన పార్కులు ఏర్పాటు చేసుకున్నామని, 7 నర్సరీల ద్వారా హరితహారం పెంపొందించుకోవడానికి వివిధ రకాలైన మొక్కలను పెంచి హరితహారంలో నాటుతున్నామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు ,ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మున్సిపల్ కమిషనర్ రఘు, ఇరిగేషన్ ఈఈ అర్జున్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది ,అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ కార్మికులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందిని గనంగా సన్మానించారు.





# నేడు తెలంగాణ గిరిజనోత్సవం

- ప్రతి గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహించాలి
- గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించాలి
- ఈ నెల 18వ తేదీన తెలంగాణ మంచి నీళ్ల పండుగ
- జిల్లా కలెక్టర్ అనుదీప్



**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 17వ తేదీ శనివారం నిర్వహించనున్న తెలంగాణ గిరిజనోత్సవంపై గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ గిరిజనోత్సవం, 18వ తేదీన తెలంగాణ మంచి నీళ్ల పండుగ కార్యక్రమాలు నిర్వహణపై కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించాలని చెప్పారు. గిరిజనుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ప్రభుత్వం తండాలను, గూడేలను గ్రామ పంచాయతీ హెూదా కల్పించిన తీరు తదుపరి పరిపాలన ప్రజలకు చేరువ చేసిన విధానాన్ని తెలియ చేయాలని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో ఎస్టీలకు రిజర్వేషన్స్ 10 శాతం పెంచిన అంశాలను వివరించాలని చెప్పారు. హైదరాబాద్‌లో బంజారా, ఆదివాసి భవన్ నిర్మాణం చేసిన విషయాలను ప్రముఖంగా ప్రస్తావించాలని చెప్పారు. కుమ్రం భీం, సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న విషయాలను తెలియచేయాలని చెప్పారు. సమ్మక్క సారక్క జాతరను రాష్ట్ర జాతరగా నిర్వహిస్తున్న తీరును, జాతర నిర్వహణకు భారీగా నిధులు కేటాయిస్తున్న తీరును తెలియచేయాలని చెప్పారు. గిరిజన జాతరలకు ప్రభుత్వం నిధులు ఇస్తున్న తీరుపై వివరాలను వెల్లడించాలని పేర్కొన్నారు. గిరిజనోత్సవం నిర్వహణకు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఉన్న గిరిజన భవనాన్ని వేడుకలు నిర్వహణకు సర్వాంగ సుందరంగా పండుగ వాతావరణం ఉట్టి పడే విధంగా ముస్తాబు చేసినట్లు చెప్పారు. జూన్ 18వ తేదీ ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ మంచి నీళ్ల పండుగను పాల్వంచ. మండలం తోగ్గుడెం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. కార్యక్రమం నిర్వహణకు మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలతో మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల సందర్శన కార్యక్రమం నిర్వహించాలన్నారు. నీళ్లను శుభ్రపర్చుతున్న తీరును వివరించాలని పేర్కొన్నారు. ఇంటింటికీ నల్లాల ద్వారా సురక్షిత మంచినీరు సరఫరా అవుతున్న తీరును వివరించాలని స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణలో భయంకరమైన తాగునీటి ఎద్దడి ఉన్న తీరును ప్రస్తావిస్తూ, మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటి సమస్యను సంపూర్ణంగా పరిష్కరించిన విధానాన్ని అద్భుతంగా తెలియజేయాలని చెప్పారు. గ్రామంలోని మహిళలతో సభ నిర్వహించాలని, గతంలో మంచినీటి కోసం పడ్డ కష్టాలను, బిందెడు నీళ్ల కోసం వీధి పోరాటాలు చేయాల్సి వచ్చిన దుస్థితిని ప్రస్తావించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి ఉచితంగా నల్లాలు బిగించి ఉచితంగా స్వచ్ఛమైన సురక్షితమైన మంచినీటిని సరఫరా చేస్తున్న తీరును వివరించాలన్నారు. తాగునీటి కష్టాలు సంపూర్ణంగా తీరిపోయి, మహిళలు సంతోషిస్తున్న విధానాన్ని ప్రముఖంగా ప్రస్తావించాలని, ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగులందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు.



## కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛతా పఖ్వాడ

**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయం నందు భారత్ కా అమృత్ మహెూత్సవ్‌లో భాగముగా ఈ నెల జూన్ 16 వ తేదీ నుండి జూన్ 30 వ తేదీ వరకు జరుగు స్వచ్చతా పఖ్వాడ కార్యక్రమం శుక్రవారం స్వచ్చతా పఖ్వాడ ప్రతిజ్ఞ నిర్వహించి 15 రోజుల కార్యక్రమాన్ని వివరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ మాట్లాడుతూ భారత్ కా అమృత్ మహెూత్సవ్‌లో భాగముగా మన సంస్థ సి అండ్ ఎండి ఎన్ శ్రీధర్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల జూన్ 16వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు స్వచ్చతా పఖ్వాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిస్పెంసరీలలో, డిపార్ట్మెంట్లలో, ఆఫీసులలో ఈ కార్యక్రమం నిర్వహించుకొనున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పని వద్ద, ఇంటి వద్ద పాటించవలసిన శుభ్రత, ప్లాస్టిక్ నివారణ, ప్రచారము మొదలుగు కారక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏజిషఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, డిజిఎం (ఐఈ) యోహన్, డిజిఎం(సర్వే)సదానందం, ఎంవిటిసి మేనేజర్ శర్మ, ఏఎస్ఓఎం. వెంకటేశ్వర్ రావు, క్వాలిటి మేనేజర్ మదన్ మోహన్, ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఎస్ఈ పర్చేస్ బి.మాధవ్, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, సీనియర్ పిఓలు సుధాకర్, మురళి, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సపాయి అమ్మ.. అన్న..
# నీకు సలాం

- బతుకమ్మ ఆటపాటతో అంబరానంటిన సంబరాలు
- పట్టణ ప్రగతి దినోత్సవ సభ విజయవంతం
- చైర్‌పర్సన్, కమిషనర్‌ను అభినందించిన కలెక్టర్





**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

మున్సిపాలిటీ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కమిషనర్ రఘు ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్



దురిశెట్టి అనుదీప్ పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అనంతరం టోపీలు బనేన్లు ధరించి డ్రస్ కోడ్‌గా మున్సిపల్ కార్యాలయం నుండి మేళతాళాలతో మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ సిబ్బందితో ర్యాలీగా బయలుదేరి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించి బతుకమ్మ ఆటపాటలతో బస్టాండు సెంటర్ మీదుగా కొత్తగూడెం క్లబ్ కు చేరుకోవడం జరిగింది ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆర్పీలు తో కలిసి బతుకమ్మ ఆట పాట ఆనందంగా డాన్స్ వేయడం జరిగింది. అనంతరం కొత్తగూడెం క్లబ్ కు చేరుకొని నాడు నేడు అభివృద్ధి నివేదిక కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పురపాలక మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని ఇతర రాష్ట్రాలు కూడా మన తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తున్నాయని వారన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ కొత్తగూడెం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని గతం తాలూకు జ్ఞాపకాలు గుర్తుకు రాకుండా భవిష్యత్తుకు తమంగా తీర్చిదిద్దే చేతులే చరిత్ర కొత్త చరిత్రకు నాంది పలుకుతాయని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణ ప్రథమ పౌరురాలు సీత లక్ష్మీ మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ కి శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రంగం లో ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని హైద్రాబాద్ శిల్పకళావేదిక లో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అవార్డ్ అందుకోవడం చాలా సంతోషమని కొత్తగూడెం మున్సిపాలిటీ ఎంపిక కావడానికి కృషి చేసిన కలెక్టర్ అనుదీప్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కమిషనర్ రఘు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన కొత్తగూడెం మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ కార్యక్రమం అనంతరం శానిటేషన్ సిబ్బంది నీ ఘనంగా సన్మానించిన కలెక్టర్ ఎమ్మెల్యే తదుపరి పట్టాల పంపిణీ నిర్వహించడం జరిగింది అనంతరం ఆత్మీయ విందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శర్మ, స్పెషల్ ఆఫీసర్ అర్జున్, మేనేజర్ సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రభాకర్, ఏ ఈ రాము, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు అశోక్, చారి, ఆర్ ఐ చందు, తెలంగాణ సాంస్కృతిక కళాకారుల బృందం, కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు పట్టణ ప్రజలు స్కూల్, పిల్లలు, టీచర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చదువుతో పాటు సామాజిక స్పృహను తట్టిలేపేలా

# ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్

- ఈ నెల 18న తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా నిర్వహణ
- గెలుపొందిన వారికి నియోజకవర్గం వారిగా బహుమతులు
- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ
- కేఎల్ఆర్, అనుబోస్ విద్యాసంస్థలలోని విద్యార్థులతో ముఖాముఖి
- దగ్గరుండి విద్యార్థులతో ఆన్లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించిన ఎడవల్లి



**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

యువతలో చదువుతో పాటు సామాజిక స్పృహను తట్టిలేపేలా ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌ను ఈ నెల 18న తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారికి నియోజకవర్గం వారిగా బహుమతులు అందజేయనున్నామని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా ఈ నెల 18న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం యువతీ, యువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని కేఎల్ఆర్, అనుబోస్ విద్యాసంస్థలలోని విద్యార్థులను కలుసుకుని రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌కు సంబంధించి వివరాలను తెలియజేయడంతో పాటు దగ్గరుండి విద్యార్థులతో ఆన్లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ స్థానిక రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి నియోజకవర్గం వారిగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. అత్యధికంగా యువకులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆన్‌లైన్‌లో కొనసాగుతుందని తెలిపారు. జనరల్ నాలెడ్జ్‌ను మెరుగపరుచుకునేలా చేయడం, సాంప్రదాయక విద్యా విధానాల పరిధిని దాటి విభిన్నంగా ఆలోచింపచేయడం, భారతచరిత్ర, తెలంగాణ చరిత, తెలంగాణ ఉద్యమం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించడం కోసం క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, మండల అధ్యక్షుడు కొండం వెంకన్న గౌడ్, బద్దికిషోర్, బత్తుల వెంకటేశ్వర రావు,చంద్రగిరి సత్యనారాయణ మరియు కళాశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.








## సీఎం సార్.. రోజుకు రూ.33తో

# ఎలా బ్రతుకుతారు..?

- జీతాలు పెంపు - పెండింగ్ బిల్స్ స్పష్టత వచ్చే వరకు స్కూల్స్ లో మిడ్డే మిల్స్ వంట బందు
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్

**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల లు పున ప్రారంభం జూన్ 12 నుచి జరిగిన పాఠశాలకు వస్తున్న విదార్థులకు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పస్తులు ఉండాల్సివస్తుంది అని ఏఐటీయూసీ జుల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం కొత్తగూడెంలో మిడ్డే మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశం విజయ లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణతో కలిసి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది పాటు పిల్లలకు అన్నం పెట్టిన కార్మికులకు రావాల్సిన లక్షలాది రూపాయల బిల్స్ 8 నెలలు పాటు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు అని ఈ ఏడాది మల్లి వంట ఉండాలి అంటే అప్పులు పెరిగి ఇబ్బందులు పడుతున్న దృశ్య పెండింగ్ బిల్స్ ఇచ్చే వరకు - పాఠశాల లో అన్నం ఉండి పెట్టేది లేదు అని రోజు వేతనమ్ 33 రూపాయలు తో బ్రతకటం ఎలా సాధ్యం అవుతుందో సీఎం కెసిఆర్ చెప్పాలి అని ప్రసాద్ డిమాండ్ చేశారు, కనీస వేతనమ్ వంట కార్మికురాలీకి 21 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జుల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, నాయకులు ప్రభావతి, మంగ, లక్ష్మి, కమల, రాములమ్మ, సరోజ,బుజమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.





## తాగునీటి బోర్ హోల్స్ పరిశీలన

**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**



పెనగడప నందు జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమము నందు పాల్గొన్న కొత్తగూడెం శాశన సభ్యులు వనమా వేంకటేశ్వర రావు విజ్ఞప్తి మేరకు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆదేశాల మేరకు శుక్రవార ప్రాజెక్టు ప్రభావిత గ్రామయిన పెనగడప సింగరేణి సంస్థ త్రాగునీటి కొరకు ఏర్పాటు చేసిన బోర్లను సింగరేణి కార్పొరేట్ హైడ్రోజియాలజిస్ట్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్.రమేష్, కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, పెనగడప సర్పంచ్ ఎం.కళావతి, సెక్రటరీ హనుమంతు, ప్రజా ప్రతినిది నాగరాజు, జికేఓసి ఓవర్మెన్ రాజ రత్నం బృందం పరిశీలించారు. అదే విధముగా నూతన బోర్లను వేసేందుకు అనువయిన ప్రదేశాలను పరిశీలించారు.

# గూడెంలో బీఎస్పీ జెండా ఎగరేస్తాం

- బీఆర్ఎస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనే శక్తి ఒక్క బీఎస్పీకే ఉంది
- అంతర్గత సర్వేల్లోనూ కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానం మాదేనని తేలింది
- నోట్ల కట్టలతో గెలవాలని చేసే ప్రయత్నాలను ప్రజలు ఓటుతో తిప్పికొట్టాలి
- పార్టీకి క్రమశిక్షణతో పని చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం
- కొత్తగూడెంలో బీఎస్పి ఎదగడంలో యెర్రా కామేష్ కృషి ఎంతో ఉంది
- బీఎస్పీ రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్ మంద ప్రభాకర్
- కొత్తగూడెం అసెంబ్లీ బూత్ కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం
- మాజీ జిల్లా అధ్యక్షుడు నానామాద్రి కృష్ణార్జున్ చిత్రపటానికి ఘన నివాళి



**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెంలో బీఎస్పీ జెండా ఎగరేస్తామని, బీఆర్ఎస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనే శక్తి ఒక్క బీఎస్పీకే ఉందని, అంతర్గత సర్వేల్లోనూ కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానం మాదేనని తేలిందని, నోట్ల కట్టలతో గెలవాలని చేసే ప్రయత్నాలను ప్రజలు ఓటుతో తిప్పికొట్టాలని, పార్టీకి క్రమశిక్షణతో పని చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని, కొత్తగూడెంలో బీఎస్పి ఎదగడంలో యెర్రా కామేష్ కృషి ఎంతో ఉందని బీఎస్పీ రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్ మంద ప్రభాకర్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గంలో కూడా బీఎస్పీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలం దారా ఫంక్షన్ హాల్లో జరిగిన అసెంబ్లీ బూత్ కమిటీ సభ్యుల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనే శక్తి ఒక్క బీఎస్పీ పార్టీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన అంతర్గత సర్వేల్లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానాన్ని తాము ఖచ్చితంగా గెలిచి తీరుతామాని నివేదికలు చెబుతున్నాని అన్నారు.గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత స్థానిక శాసనసభ్యుడు వనమా గత నాలుగేళ్లుగా ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేక పోయారని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి పోతున్నాయని మంచినీటి సమస్య పరిష్కారానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో నోట్ల కట్టలతో గెలవాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఓటర్లు చైతన్య వంతమై ఓటు అనే ఆయుధంతో ఈ కుట్రలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఓటును అమ్ముకుంటే ప్రశ్నించే తత్వం,జవాబు దారితనం కొల్పోతారని అన్నారు..ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి స్థానికంగా ఉంటూ ప్రజలతో మమేకం అవుతూ సమస్యల అవగాహన ఉన్నప్పుడే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు..ఈ ప్రాంతంలో బీఎస్పి అన్ని రంగాలలో బలంగా ఉందని, ఈ స్థాయి చేరుకోవడం వెనుక ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. ఒక సైనికుడిలా కష్టపడుతూ కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారని అభినందించారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో పదవులు వాటంతట అవే వస్తాయని భరోసా ఇచ్చారు. ప్రజల పక్షాన ఉంటూ బెదిరింపులు, నిర్బంధాలు, కేసులకు భయపడకుండా పోరాటం చేస్తే మాత్రమే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని,సమయం వచ్చినప్పుడు ఓటు అనే కృతజ్ఞత భావం చూపి గెలిపించుకుంటారని దశ,దిశ నిర్దేశం చేశారు.ముందుగా మహనీయుల చిత్రపటానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు నానామాద్రి కృష్ణర్జున్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్,జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్,జిల్లా మహిళా కన్వీనర్ బండి రమణి,జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి తదితరులు పాల్గొన్నారు.







# కష్టానికి దక్కిన సత్కారం..

- శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రంగంలో ఉత్తమ మున్సిపాలిటీగా కొత్తగూడెం ఎంపిక
- హైదరాబాదులో అవార్డు అందుకున్న చైర్ పర్సన్, కమిషనర్
- అవార్డు అందజేసిన మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్

**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

కష్టానికి తగిన సత్కారం దిక్కింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలలో బాగంగా 50 వేల జనాభా పైబడి లక్ష లోపు ఉన్న మున్సిపాలిటీలకు శుక్రవారం హైదరాబాదులో కొత్తగూడెం మున్సిపాలిటీకి శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రంగంలో ఉత్తమ మున్సిపాలిటీగా కొత్తగూడెం ఎంపికైంది. హైద్రాబాద్ శిల్పకళావేదికలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, సిడిఎంఏ సత్యనారాయణ, మాజీ చీఫ్ సెక్రటరీ రాజీవ్ శర్మ, మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కొత్తగూడెం మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ రఘు అవార్డ్ అందుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మున్సిపాలిటీలో ఏ చిన్న సమస్య వచ్చినా... మొక్కవోని సంకల్పంతో ఎదుర్కొంటూ.. వాటికి తనదైన శైలిలో పరిష్కారం చూపుతూ నేడు ఉత్తమ మున్సిపాలిటీగా



నిలపడంలో ఎంతో కృషి చేశారు చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి. అంతేకాదు తడిచెత్త పొడి చెత్త నిర్వహణలో తన వార్డుతో పాటుగా కొత్తగూడెం మున్సిపాలిటీ మొత్తం ఎంతో ఆదర్శవంతంగా.. సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. అందరిచేతా ప్రశంసలు అందుకున్నారు. ఇలా అనేక రకాల ప్రభుత్వ కార్యక్రమాలను ఎంతో నేర్పరిగా చేపడుతూ.. ప్రతి ఒక్క సమస్యను ఛాలెంజ్‌గా తీసుకుంటూ.. నేడు శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రంగంలో ఉత్తమ మున్సిపాలిటీగా నిలపడం పట్ల పలువురి ప్రముఖులు మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతితో అభివృద్ధి



- ప్రతి నెలా పట్టణ ప్రగతి ద్వారా మున్సిపాలిటీలకు నిధులు
- ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పులే లక్ష్యంగా పట్టణ ప్రగతి
- సీఎం కేసీఆర్ పాలనలో మున్సిపాలిటీలకు కొత్త హంగులు
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధికి కేరాఫ్‌గా తెలంగాణ
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమం



**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

పట్టణ ప్రగతితో అభివృద్ధి సాధ్యమైందని, ప్రతి నెలా పట్టణ ప్రగతి ద్వారా మున్సిపాలిటీలకు నిధులు రావడంతో మున్సిపాలిటీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుంటున్నామని, ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పులే లక్ష్యంగా చేపట్టిన పట్టణ ప్రగతితో మంచి సత్ఫలితాలను ఇస్తోందని, సీఎం కేసీఆర్ పాలనలో మున్సిపాలిటీలకు కొత్త హంగులు సంతరించుకున్నాయని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధికి కేరాఫ్‌గా తెలంగాణ నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని స్నేహ గార్డెన్స్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంతో మున్సిపాలిటీల అభివృద్ధి ముందంజలోకి వెళ్తున్నాయని, ప్రతినెల పట్టణ ప్రగతి ద్వారా మున్సిపాలిటీలకు నిధులు రావడంతో అభివృద్ధికి సుగమమైంది అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంతో నగరాలు పట్టణాలు, కొత్త రూపు సంతరించుకుంటున్నాయి అన్నారు. పట్టణాలు రూపురేఖలను మార్చి ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పులు తీసుకురావడం లక్ష్యంగా చేపట్టిన పట్టణ ప్రగతి సత్ఫలితాలని ఇస్తున్నది అన్నారు. ప్రణాళిక బద్ధంగా పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, రహదారుల నిర్వహణ, పచ్చదనం, నర్సరీ ల ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, పబ్లిక్ టాయిలెట్స్ కోసం అవసరమైన స్థలాలు గుర్తింపు పట్టణ జనాభాకు అనుగుణంగా ప్రకృతి వనాలు సకల సౌకర్యాలతో వైకుంఠధామాలు డంపింగ్ యార్డు పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక కార్యక్రమాలను పట్టణ ప్రగతి ద్వారా రూపుదిద్దుకోవడం జరిగింది అన్నారు. మొక్కలు నాటడం క్రీడా ప్రాంగణాలు ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు వంటి పనులను గుర్తించి మున్సిపాలిటీ రూప్ రేఖలు మార్చడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో అభివృద్ధి చేసుకోవడం జరిగింది అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పుష్కరించేందుకు పట్టణ ప్రగతి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. అంతేకాకుండా ప్రజలు భాగ్యస్వామ్యంతో అంతర్గత రహదారులు విస్తరణ, వీధిదీపాలు ఏర్పాటు, సెంటర్ లైటింగ్, మురుగు కాలువలు రోడ్లపై నిలువ ఉండకుండా చూడటం, దోమల నివారణ, తాగునీటి రక్షణ చర్యలు, రోజువారి పరిశుభ్రత లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అభివృద్ధికి కేరాఫ్‌గా తెలంగాణ నిలిచినది సీఎం కేసీఆర్ నేతృతంలో ఎంతో అభివృద్ధి సాధించామని ఆయన తెలిపారు ,దేశంలో ఎక్కడైనా విధంగా తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 24 గంటలు ఉచిత విద్యుత్ కేసీఆర్ కిట్టు రైతు బీమా వంటి పథకాలు అందుతున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారధ్యంలో అనేక సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయని అన్నారు. గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని ఆయన తెలిపారు. 25 కోట్లతో మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు అయిన తెలిపారు, ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఐదు కోట్ల 50 లక్షలతో మున్సిపాలిటీ నూతన భవన నిర్మించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో మణుగూరు మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత దేశంలోనే తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాలలో ముఖ్యంగా గ్రామాలు పట్టణాల అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు.





## ఈ నెల 30 వరకు స్వచ్ఛ్ పఖ్వాడా

**శామ్, జూన్16(కెరటం ప్రతినిధి)**

సింగరేణి వ్యాప్తంగా స్వఛ్ పఖ్వాడ కార్యక్రమం జూన్ 16 నుండి 30వ తేదీ వరకు పక్షం రోజుల పాటు నిర్వహించబడుతుంది. అందులో భాగంగా శుక్రవారం అన్ని ఏరియాలలోని గనులు డిపార్ట్మెంట్లలో స్వచ్ఛ్ పఖ్వాడా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఓపి ఎన్‌వికే శ్రీనివాస్, విశిష్ట అతిథులుగా డైరెక్టర్ పా ఎన్.బలరాం ఐఆర్ఎస్, డైరెక్టర్ పి అండ్ పి జి వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. డైరెక్టర్ పా ఎన్ బలరాం ఐఆర్ఎస్ మాట్లాడుతూ... ఈ 15 రోజులే కాకుండా ప్రతి రోజు కూడా పరిశుభ్రతను విధిగా ఆచరించాలని తమ ఇంటిలో, ఆఫీసులో ఈ స్వచ్ఛ్ కార్యక్రమాన్ని చేపట్టి ఆరోగ్యకరమైయన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డైరెక్టర్ పి అండ్ పి జి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ స్వాంతంత్ర్యం కంటే పరిశుభ్రత ముఖ్యం అనేవారు అని గుర్తు చేశారు. దీనిని అనుసరించి మన భారత ప్రభుత్వము స్వఛ్ పఖ్వాడ కార్యక్రమం 15 రోజుల పాటు నిర్వహిస్తుం దని అన్నారు. దీని ద్వారా ప్రజలలో అవగాహన తీసుకువచ్చి పరిశుభ్రమైన వాతావరణం, పరిశుభ్రమైన పరిసరాలు నిర్మించుకుంటే అవే అభివృద్దికి పునాదులౌతా యని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ తమ పరిధిలో శుభ్రత పాటిస్తూ, పరిసరాలను కూడా శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవా లని హితవు పలికారు. హెడ్ ఆఫీస్‌లో నిర్వహించిన టువంటి స్వచ్ఛ్ పఖ్వాడా ప్రారంభ కార్యక్రమానికి డైరెక్టర్ ఓపి ఎన్‌వికే శ్రీనివాస్ మాట్లాడారు... స్వచ్ఛతా ప్రాముఖ్యతను వివరిస్తూ పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు. 2016లో భారత ప్రభుత్వం ద్వారా స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమం ప్రారంభించబడినదని అన్నారు. తాను ప్రారంభించిన స్వచ్ భారత్ అభియాన్‌కు గానూ గ్లోబల్ గోల్ కీపర్ అవార్డ్ ను




బిల్ గేట్స్ ఫౌండేషన్ నుండి మోడీ పొందారని అన్నారు. స్వచ్ఛతా అనేది మన జీవన విధానంగా మారాలని అన్నారు. జిఎం హెచ్‌ఆర్‌డి హెచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివైపిఎం శివకుమార్ ఉద్యోగులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె. బసవయ్య, కార్పొరేట్ జిఎంలు గురవయ్య, శ్రీ సుధాకర్ రావు, శ్రీ హనుమంత రావు, డిజిఎం పర్సనల్‌లు కె.శ్రీనివాస రావు, టిబిజికేఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రతినిధి విజయభాస్కర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.